www.vishalabharati.com
epaper:vishalabharati.com
సోమవారం, హైదరాబాద్
02 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## విపక్షాలను నమ్మితే రాష్ట్రం అంధకారమే

- బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మనలాంటి ఒక్క పథకమైనా వుందా?
- షాద్ నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

2



## రాష్ట్రంలోనే ఆదర్శంగా పటాన్ చెరు మార్కెట్ యార్డు

- జియాగూడ మీట్ మార్కెట్ తరలింపునకు ప్రణాళిక
- రైల్వే భూమి కేటాయింపునకు కేంద్రానికి సిఫార్సు

3



## హిందూ ధర్మ పరిరక్షణలో బ్రాహ్మణుల పాత్ర కీలకం

- రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్
- బీరంగూడలో వేద పాఠశాల, వసతి గృహం
- బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

4




# వ్యూహాల పల్లకిలో పార్టీలు

## ప్రచారంలో గులాబీదళం
## కొంత వెనుకబడ్డ ప్రతిపక్షాలు

**షాద్ నగర్,విశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికలకు అన్ని పార్టీలూ సన్నద్ధమవుతున్నప్పటికీ బీఆర్ఎస్ కొంత ముందంజలో ఉందని చెప్పవచ్చు. మిగతా పార్టీలు ఇంకా అభ్యర్థులను ఎంపిక చేయలేదు. కాంగ్రెస్ లో దరఖాస్తులు పరిశీలనలో ఉండగా, బీజేపీలో ఆ కసరత్తే మొదలు కాలేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ఎంపిక చేసి వారు ప్రజాక్షేత్రంలోకి వెళ్లే లోపునే బీఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని పూర్తిచేసే యోచనలో ఉన్నారు. అందులో భాగంగా ఇప్పటికే అభ్యర్థులుగా ప్రకటించిన వారు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు.

**బిఆర్ఎస్ అభ్యర్థిగా అంజయ్యయాదవ్.**

**బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసిఆర్** గ్రేటర్ పరిధిలో ఇద్దరు మినహా సిట్టింగ్ ఎమ్మెల్యేలనే అభ్యర్థులుగా ప్రకటించారు. దీంతో షాద్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మళ్ళీ అంజయ్యయాదవ్ కే అవకాశం కల్పించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అంజయ్యయాదవ్ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని ఉవ్విళ్ళుతున్నారు.పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులు పూర్తిచేస్తూ, కొత్తపనులకు ప్రారంభోత్సవాలు చేస్తూ రాబోయే ఎన్నికల్లో మళ్ల

..మిగతా 2 లో

# అహింసను ప్రపంచానికి చాటిన మహనీయుడు గాంధీజీ

- జాతిపిత మహాత్మా గాంధీ మార్గం అనుసరణీయం
- ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు
- స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు



**పటాన్ చెరువిశాలభారతి:** అహింసను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. మహాత్మ గాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ గ్రామంలోని మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాకుండా ప్రపంచానికే స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. నేటి యువత మహాత్మా గాంధీ బాటలో పయనించాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో బహుజన రాజ్యం కోసం బాపూజీ చూపిన మార్గంలో పయనించి మన ఆకాంక్ష

..మిగతా 2 లో



# కేసీఆర్ తప్ప దేశంలో 'డబుల్' ఇండ్లు కట్టిన చరిత్ర లేదు

- ఇలాంటి ఇండ్లు ఎక్కడైనా కట్టినట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తా
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయి
- పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- కొల్లూరులో మూడవ విడత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పంపిణీ

**పటాన్ చెరు,విశాలభారతి:** ముఖ్యమంత్రి కెసిఆర్ తప్ప దేశ రాజకీయ చరిత్రలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించిన చరిత్ర లేదని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటువంటి ఇల్లు దేశంలో ఎక్కడైనా కట్టినట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తానని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయని మంత్రి

..మిగతా 2 లో

# వ్యూహాల పల్లకిలో పార్టీలు

**మొదటిపేజీ తరువాయి**

తమనే గెలిపించి ఆశీర్వదించాల్సిందిగా ప్రజల వద్దకు వెళ్తున్నారు. ప్రభుత్వం వివిధ వర్గాలవారికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరిస్తున్నారు. కొత్తవాటికి శ్రీకారం చుడుతున్నారు. ఈ నెలాఖరులోపే వివిధ కార్యక్రమాలు పూర్తిచేసే యోచనలో ఆయన ఉన్నారు. అంతేకాకుండా అంజయ్యయాదవ్ కు సంబంధించిన ప్రచార రథాలు నియోజకవర్గంలో ప్రచారం మొదలు పెట్టాయి.

**కాంగ్రెస్ లో టికెట్ కోసం ఆశవహుల ఎదురుచూపులు.**

కాంగ్రెస్ లో టికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న ఆశావహులు ఎదురుచూస్తున్నారు. టికెట్ తమకేననే ధీమాలో ఉన్నవారు ఎన్నికల సరంజామా సిద్ధం చేసుకుంటున్నారు. కొద్దిరోజుల్లో మొదటి జాబితా వెలువడుతుందని భావిస్తున్నారు.షాద్ నగర్ నుంచి అభ్యర్థిత్వం ఆశిస్తున్న వీర్లపల్లి శంకర్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ లు ఎవరికి వారే తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు.అధిష్టానం ఆశీస్సులు తమకే ఉంటాయానే ధీమాలో వున్నారు. అధిష్టానం అప్పగించిన కార్యక్రమాలు పెద్దఎత్తున నియోజకవర్గంలో చేపడుతూ టికెట్ రేసులో వీర్లపల్లి శంకర్ కొంతముందంజలో వున్నాడని చెప్పవచ్చు. అభ్యర్థుల్ని ఎప్పుడు ప్రకటించినా వెంటనే రంగంలోకి దిగేందుకు ఎవరికి వారు తమ ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

**బీజేపీ పార్టీలో సందిగ్ధత.**

బీజేపీ ఇప్పటి వరకు టికెట్లకు సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో సందిగ్ధత నెలకొంది. నియోజకవర్గం నుంచి టికెట్లను ఆశిస్తున్నవారు ఇప్పటికే తమవంతు ప్రయత్నాలు మొదలుపెట్టారు.

షాద్ నగర్ బీజేపీ టికెట్ ను నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, మిథున్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి లు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఎవరికి వారు కార్యక్రమాలు చేస్తూ టికెట్ తమకే అనే ధీమాలో వున్నారు. టికెట్ కేటాయింపులో మాత్రం సందిగ్ధత నెలకొంది.





# కేసీఆర్ తప్ప దేశంలో 'డబుల్' ఇండ్లు కట్టిన చరిత్ర లేదు

- ఇలాంటి ఇండ్లు ఎక్కడైనా కట్టినట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తా
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయి
- పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- కొల్లూరులో మూడవ విడత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పంపిణీ

**పటాన్ చెరు,విశాలభారతి:** ముఖ్యమంత్రి కెసిఆర్ తప్ప దేశ రాజకీయ చరిత్రలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించిన చరిత్ర లేదని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటువంటి ఇల్లు దేశంలో ఎక్కడైనా కట్టినట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తానని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు కేసీఆర్ నగర్ ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిహెచ్ఎంసి పరిధిలోని పటాన్ చెరు, నాంపల్లి, గోషామహల్, కూకట్ పల్లి, ఖైరతాబాద్, చార్మినార్ నియోజకవర్గాలకు చెందిన 6067 మంది డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు రాండమైజేషన్ పద్ధతి ద్వారా ఇళ్లను కేటాయించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్, సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్కకి జిహెచ్ఎంసిలో కట్టిన ఇళ్ల గోడలు చూపిస్తే ఇలెక్కడ ఉన్నాయని వెటకారం చేశాడని విమర్శించారు. గాలి మీద ఎన్ని అయినా మాట్లాడవచ్చని, నిలబడి కట్టినోడికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పనితనం తెలుస్తుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలనేది సీఎం ఆలోచన అన్నారు. పారదర్శకంగా డబుల్ బెడ్ రూంల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. సెక్రటేరియట్ నిర్మిస్తే లంక బిందెలు ఉన్నాయని చెప్పి ఎన్నో ఇబ్బందులు పెట్టారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూపాయి ఖర్చు లేకుండా నూరు శాతం సబ్సిడీ పై డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేస్తుందని గుర్తు చేశారు. జిహెచ్ఎంసి ద్వారా 9600 కోట్లతో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టడం జరిగిందని తెలిపారు. తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, జిహెచ్ఎంసి పరిధిలోని ప్రతి పేదవాడికి ఇండ్లు ఇవ్వాలన్నదే సీఎం కేసిఆర్ కోరిక అని అన్నారు. అనంతరం పటాన్ చెరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... పటాన్ చెరు నియోజకవర్గంలో 28వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. అత్యంత ఖరీదైన కొల్లూరు ప్రాంతంలో సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఇస్తున్నారని చెప్పారు. సీఎం కేసిఆర్ ను మూడవ సారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించండని ఆయన కోరారు.







# విపక్షాలను నమ్మితే రాష్ట్రం అంధకారమే

- బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మనలాంటి ఒక్క పథకమైనా వుందా?
- షాద్ నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



**షాద్ నగర్,విశాలభారతి:** అభివృద్ధి, సంక్షేమంలో దేశంలో మనమే ఆదర్శంగా వున్నామని, దేశంలో బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మనలాంటి ఒక్క పథకమైనా వుందా చెప్పాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో సాగుతున్న అభివృద్ధి మరింత వేగంగా సాగాలన్న, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న బిఆర్ఎస్ కు అండగా ఉండాలన్నారు.షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద, రంగంపల్లి గ్రామాల్లో రూ 3.30కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి 30 లక్షలు, దళిత కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 25 లక్షలు, మరో 10 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ భవనం, రూ 17 లక్షలతో రజక, నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన, 15 లక్షలతో మహిళ సమాఖ్య భవనం, మరో 15 లక్షలతో మైనార్టీ కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సిసి రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం లక్షలాది రూపాయలతో శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు పచ్చగా ఉన్నాయంటే దానికి ముఖ్యమంత్రి కేసీఆర్ చల్లని కరుణ కారణమని, ఆయన ఆశీస్సులతో నియోజక వర్గంలోని పల్లె సీమలు కళకళలాడుతున్నాయని అన్నారు. కనివిని ఎరుగని రీతిలో ఆయా గ్రామాల్లో ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఒక్కసారి జరుగుతున్న అభివృద్ధిని పరిశీలిస్తే అర్థం అవుతుందని అన్నారు.స్థానిక వార్డు సభ్యుడు యువ నాయకుడు తబ్రెజ్ ఆధ్వర్యంలో 50 మంది మైనారిటీలు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు .ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ సాదిక్, ఎంపీటీసీలు శ్రీశైలం, రాధాకృష్ణ గ్రామ సర్పంచ్ సిరిగిద్ద లలిత వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అహింసను ప్రపంచానికి చాటిన మహనీయుడు గాంధీజీ







- జాతిపిత మహాత్మా గాంధీ మార్గం అనుసరణీయం
- ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు
- స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు

**పటాన్ చెరువిశాలభారతి :** అహింసను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. మహాత్మ గాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ గ్రామంలోని మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాకుండా ప్రపంచానికే స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. నేటి యువత మహాత్మా గాంధీ బాటలో పయనించాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో బహుజన రాజ్యం కోసం బాపూజీ చూపిన మార్గంలో పయనించి మన ఆకాంక్షలను సాకారం చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా చిట్కుల్ గ్రామంలో పారిశుద్ధ్య పనులలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛత కార్యక్రమంలో భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పచ్చదనం కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, పంచాయతీ కార్యదర్శి కవిత, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు కృష్ణ, వెంకటేశ్, భుజాంగం, శ్రీను, మురళీ, వెంకటేశ్, రాజ్ కుమార్, యాదగిరి, ఆంజనేయులు, మాజీ పిఏసీఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, చాకలి వెంకటేష్, ఏఎన్ఎంలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రంలోనే ఆదర్శంగా పటాన్ చెరు మార్కెట్ యార్డు

- **జియాగూడ మీట్ మార్కెట్ తరలింపునకు ప్రణాళిక**
- **రైల్వే భూమి కేటాయింపునకు కేంద్రానికి సిఫార్సు**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **20 కోట్ల రూపాయలతో 160 దుకాణ సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన**

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో 20 కోట్ల 46 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 160 దుకాణ సముదాయాల నిర్మాణ పనులకు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో రైతులకు, కొనుగోలుదారులకు, వ్యాపారస్తుల సౌకర్యార్థం 2016 లో సీఎం కేసీఆర్ సహాయ సహకారాలతో 14 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో మార్కెట్ యార్డును ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉల్లిగడ్డ, కూరగాయల మార్కెట్ వ్యాపారాలు కొనసాగుతున్నాయని, త్వరలోనే జియాగూడలోని మీట్ మార్కెట్ సైతం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న వ్యాపారాలకు అనుగుణంగా యార్డు పక్కనే గల 40 ఎకరాల రైల్వే స్థలం అందించాలని స్థానిక పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ద్వారా రైల్వే శాఖకు విన్నవించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే సానుకూల స్పందన వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హారిక, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, మార్కెటింగ్ శాఖ అధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అందరికీ ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **ఘనంగా గాంధీ మహాత్ముడి జయంతి వేడుకలు..**

**పటాన్ చెరువిశాలభారతి :** ప్రపంచానికి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి కార్యాలయం, గాంధీ పార్క్, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల గాంధీ మహాత్ముడి విగ్రహాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస పద్ధతుల ద్వారా దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహోన్నత నాయకుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. నేటి తరాలకు మహాత్మా గాంధీ చరి tranu తెలియజేసే విధంగా ప్రతి గ్రామపంచాయతీ ఆవరణలో విగ్రహాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన కూడళ్లలో సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎంపిడిఓ బాన్సిలాల్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# ఆరు గ్యారెంటీలే అస్త్రాలుగా ఈ ప్రభుత్వం కూల్చుతాం

**టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలే అస్త్రాలు చేసుకొని రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చుతామని టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి, షాద్ నగర్ అసెంబ్లీ ఇన్చార్జి వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్ నగర్ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల గురించి ఇంటింటి ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నమ్మి రెండుసార్లు అధికారం ఇస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచిందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని ఆయన అన్నారు.

మహిళలకు ప్రతీ నెల రూ.2,500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కు గ్యాస్ సిలిండర్, రైతులకు ఏటా రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, పంటకు రూ.500 బోనస్, ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇళ్లు లేనివారికి ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షల సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. నెలకు రూ.4 వేల పింఛన్, రూ.10 లక్షల ఆరోగ్యబీమా, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూళ్లు నెలకొల్పుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబర్ ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, రఘు, బాలరాజ్ గౌడ్, అందె మోహన్, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, సీతారాం, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.



# ఓయూ ఎన్ ఎస్ యుఐ అధ్యక్షుడుగా మెడ శ్రీను

**ఓయూ,విశాలభారతి:** నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ( NSUI ) ఉస్మానియా యూనివర్సిటీకి అధ్యక్షులుగా మెడ. శ్రీనును నియమించారు.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ. తనను నియమించిన జాతీయ అధ్యక్షుడు నీరజ్ కుందన్ అన్నగారికి మరియు ఎన్ ఎస్ యు ఐ ఇంచార్జ్ కన్నయ్య కుమార్ మరియు నేను చేస్తున్న ఉద్యమాన్ని గుర్తించి నామీద విశ్వాసంతో నాకు మద్దతుగా నిలిచినటువంటి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్, హైదరాబాద్ ప్రెసిడెంట్ అభిజిత్ యాదవ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పారు. రానున్న రోజుల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమం చేస్తానని చెప్పారు. పలువురు శ్రీను కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# చంద్రబాబుకు మద్దతుగా దీక్ష

**పలువురు సంఘీభావం**

**ఓయూ,విశాలభారతి:** నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఈ సోమవారం సత్యమేవ జయతే నిరాహార దీక్ష కార్యక్రమం సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంఛార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ అధ్వర్యంలో బౌద్ధ నగర్ లోని లైన్స్ నివాసంలో ఉదయం 9.గంటల నుండి సాయంత్రం 4.గంట వరకు నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి,పోలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ ప్రసూన ఇరువురు వల్లారపు శ్రీనివాస్ కుమార్ తో పాటు దీక్షలో కూర్చున్న వారికి శ్రీనివాస్ కి సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు .ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా సికింద్రాబాద్ తెలుగుదేశం నేతలు డివిజన్స్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్, కృష్ణ ,తడక వినోద్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సంద్యపోగు రాజశేఖర్,రాష్ట్ర కార్యదర్శి కట్ట రాములు,పార్టీ సీనియర్ నాయకులు మంద వెంకట్ స్వామి,బండి మురళి కృష్ణ, విజయ్ , మంద మురళి,శశిరేఖ చిరంజీవి రాజు, చంద్ర మోహన్,కత్తెర శ్రీనివాస్ యాదవ్, టెంట్ హౌస్ శంకర్ , రాజు, లక్ష్మణ ముదిరాజు, గణేష్, శ్రీశైలం,జగదీష్ గౌడ్, విక్రమ్ ,సుధాకర్, పద్మ , పుష్ప, ప్రసాద్ రావు, శ్యామ్, పుప్పాల విజయ్, స్వామి , మహేందర్ ,శ్రీను,నర్సింహ , రాజేష్,అశోక్,దేవేందర్ , పెయింటర్ విజయ్, వినోద్ పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com






# హిందూ ధర్మ పరిరక్షణలో బ్రాహ్మణుల పాత్ర కీలకం

- రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్
- బీరంగూడలో వేద పాఠశాల, వసతి గృహం
- బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా ముగిసిన తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్తక సభ చతుర్వేద సదస్సు, తెలంగాణ విద్వత్ పరీక్షలు
- ముఖ్య అతిథులుగా హాజరైన రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ శరత్ కుమార్

**పటాన్ చెరువిశాలభారతి:** హిందూ ధర్మ పరిరక్షణలో బ్రాహ్మణుల పాత్ర అత్యంత క్రియాశీలకమైనదని రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్న చతుర్వేద సదస్సు, తెలంగాణ విద్వత్ పరీక్షల ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ
సందర్భంగా వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాస్త్రక్తంగా ఆశీర్వచనాలు అందజేశారు. మూడు రోజులుగా వివిధ అంశాల్లో వివిధ రాష్ట్రాల నుండి హాజరైన 150 మంది వేద పాఠశాల విద్యార్థులకు విద్వత్ పరీక్షలు నిర్వహించి, పట్టా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ
సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ..బ్రాహ్మణులకు ఏ దేశంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. అతిపిన్న వయసులో వేదాలను అవపోసాన పట్టి, వేదాల గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు తెలియజెప్పడం కేవలం బ్రాహ్మణులకే దక్కిందన్నారు. బ్రాహ్మణుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు, సనాతన ధర్మానికి పుట్టినిల్లు భారతదేశమని చెప్పారు. హిందూ ధర్మ పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్న బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎల్లప్పుడు అండగా ఉంటూ ధర్మ పరిరక్షకుడుగా పనిచేస్తున్నారని అన్నారు. స్వరాష్ట్రంలోనే దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందని, అర్చక ఉద్యోగులకు అత్యుత్తమమైన వేతన వ్యవస్థ ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని బీరంగూడ గుట్టపై. అత్యాధునిక సౌకర్యాలు..దేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా వేద పాఠశాలను నిర్మించడంతో పాటు వసతి గృహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి భూ కేటాయింపు అంశంలో సహకరించాలని జిల్లా కలెక్టర్ శరత్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ కు విన్నవించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే సొంత నిధులతో ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్డీవో రవీందర్ రెడ్డి, తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్తక సభ అధ్యక్షులు రాధాకృష్ణ శర్మ, గూడెం మధుసూదన్ రెడ్డి, వేద బ్రాహ్మణులు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లిలో నేడు ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి మేయర్ జక్కా వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సత్యం శాంతి అహింస లే ఆయుధాలుగా ప్రపంచాన్ని జయించిన జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా వారి ఆశయాలను భావితరాలకు అందజేద్దామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.



# చంద్రబాబు సత్యాగ్రహ దీక్షకు బండి రమేష్ సంఘీభావం



**శేరిలింగంపల్లి ,విశాలభారతి:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ లోని రాజమండ్రి సెంట్రల్ జైల్లో తన అక్రమ అరెస్టు పై న్యాయపోరాటం చేస్తూ గాంధీ జయంతి సందర్భంగా సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. దీనికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ మద్దతును తెలియజేశారు.ఈ మేరకు చంద్రబాబు సతీమణి,నారా భువనేశ్వరి,కుమారుడు నారా లోకేష్ సైతం న్యాయం కోసం సత్యాగ్రహ దీక్షను చేపట్టారు. వీరి ముగ్గురి సత్యాగ్రహ దీక్షలకు తన వంతు మద్దతును తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. చంద్రబాబు అభిమానిగా,క్రమశిక్షణ గల ప్రజా నాయకుడిగా,వారితో కలిసి నడిచిన వ్యక్తిగా హృదయపూర్వకంగా వారి దీక్షకు సంఘీభావం తెలియజేస్తున్నానని సోమవారం ప్రకటనలో తెలిపారు.



# పారిశుద్ధ కార్మికుల సేవలు మరువలేనివి

**షాద్ నగర్,విశాలభారతి:** గ్రామాలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సేవలు మరువలేనివని బిజెపి కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు పసుల నరసింహులు యాదవ్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామంలో మండల ఉపాధ్యక్షులు బాయిగడ్డ ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. పారిశుద్ధ కార్మికులను శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పిప్పల నరేందర్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి మహేష్ ,రంగారెడ్డి జిల్లా సాంస్కృతి శాఖ కో కన్వీనర్ నరేందర్ రెడ్డి, యువమోర్చా ఉపాధ్యక్షులు తిరుపతి, మహేష్, నీల రమేష్, ఎదిరే రాములమ్మ, లక్ష్మమ్మ, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

**పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరువిశాలభారతి :** అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామంలో తలారి మల్లేష్, సుల్తాన్ పూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ అమీన్ పూర్ మండల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో వీఆర్ వన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో జిన్నారం ఎంపిపి రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, అమీన్ పూర్ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రటరీ రమేష్ యాదవ్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, ఎస్సి సెల్ వైస్ ప్రెసిడెంట్ జయశ్రీను, ఈశ్వర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, భిక్షపతి, లక్ష్మణ్, పెంటేష్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.
జిన్నారం మండల్ ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్, అమీన్ పూర్ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రటరీ రమేష్ యాదవ్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, ఎస్సి సెల్ వైస్ ప్రెసిడెంట్ జయశ్రీను పాల్గొన్నారు.





# విద్యార్థులకు క్రీడలు ముఖ్యమే

- బీఆర్ఎస్ నేత గూడెం మధుసూదన్ రెడ్డి
- ఘనంగా ముగిసిన జివిఆర్ఎస్ స్మారక ఛాంపియన్షిప్ పోటీలు

**పటాన్ చెరు,విశాలభారతి:** చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు ముఖ్యమేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక 9వ జాతీయస్థాయి ఛాంపియన్షిప్ కార్యక్రమానికి గూడెం మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశనుండే చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగరి అశోక్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# బీసీలు రాజ్యాధికారాన్ని దక్కించుకోవాలి

**శేరిలింగంపల్లి గడ్డ బీసీ ల అడ్డా**
**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** బీసీలు రాజకీయ రంగంలో నిలదొక్కుకొని రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు నాథ్ యాదవ్ బీసీ కులాలకు పిలుపునిచ్చారు.చందానగర్ లోని శ్రీ సుప్రజ హోటల్ లో బీసీ జన జాగరణ ఐక్య వేదిక చైర్మన్ బేరి రాంచందర్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ.. బీసీలు దశాబ్దాలుగా తమ హక్కుల కోసం పోరాడాల్సి రావడం దారుణమన్నారు. 'ఓట్లు, మనవి సీట్లు మావే అనే నినాదంతో ముందుకు సాగితేనే న్యాయం జరుగుతుందన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య దేశంలో బీసీలు అన్ని రంగాల్లో అణిచివేయబడ్డారన్నారు.బీసీ ల ఐక్యత ద్వారానే రాజ్యాధికారం సాధ్యమన్నారు. అన్ని సమస్యలు రాజ్యాధికారంతో మాత్రమే పరిష్కారం అవుతాయని తెలియజేశారు.శేరిలింగంపల్లి గడ్డ బీసీ ల అడ్డా అని నిరూపించుకుందామన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతి పార్లమెంట్ స్థానం లో 2 ఎమ్మెల్యే సీట్లను బీసీలకు ఇచ్చే విధంగా పట్టుదలతో ఉందన్నారు. భవిష్యత్తు లో బీసీలందరు ఐక్యతతో ముందుకు వెళ్ళన్నారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నంద కుమార్ యాదవ్,బీసీ పెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ జన జాగరణ ఐక్య వేదిక చైర్మన్ బేరి రాంచందర్ యాదవ్,శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు రమేష్ యాదవ్ తదితరులు మాట్లాడుతూ.. బీసీల ఐక్యత చాటే సమయం ఆసన్నమైంది.. శాసనసభ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు 60 సీట్లు కేటాయించాలన్నారు.బీసీలు ఐక్యత చాటే సమయం ఆసన్నమైందని,వచ్చే శాసన సభ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు 60 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు శాతం ఉన్న రెడ్డిలు 40 అసెంబ్లీ స్థానాల్లో ఉన్నారు,1 శాతం ఉన్న వెలమలు 10 అసెంబ్లీ స్థానల్లో ఉన్నారు, మరి 60 శాతం ఉన్న బీసీలు కేవలం 22స్థానాలో ఉండడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు.రాష్ట్రంలో బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి తదితర పార్టీలు కచ్చితంగా 60అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని,లేకపోతే రాబోయే రోజుల్లో బీసీల సత్తా ఏంటో చూపెడతామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సెగ్మెంట్లో ఏడు అసెంబ్లీ స్థానాలకు గాను కచ్చితంగా బీసీ జనాభా ప్రాతిపదికన రెండు అసెంబ్లీ స్థానాలను కచ్చితంగా బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు గౌడ్, భరత్ యాదవ్,కిరణ్, పవన్,రాజేష్,పవన్,చరణ్ రెడ్డి,బీసీ యువజన సంఘం అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్, యువజన నాయకులు అందెల కుమార్ యాదవ్,ప్రభాకర్ యాదవ్,గణేష్ యాదవ్, నర్సింహా ముదిరాజ్, మహిళా నాయకురాలు సరోజనమ్మ, వెంకట లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.






# పేదల సొంతింటి కలను సాకారం చేసిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్

- అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు
- ఎంతో పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపిక
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** పేదల సొంతింటి కల సాకారం చేసిన గొప్ప మనసున్న నేతగా సీఎం కేసీఆర్ చరిత్రలో నిలుస్తారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.నియోజకవర్గంలో మూడవ విడత డ్రాలో వచ్చిన 1819 మంది లబ్దిదారులకు,మూడు విడతలలో కలిపి 2819 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
అందులో దివ్యాంగులు 70, ఎస్సీ479,ఎస్టీ 169 , ఇతరులు 2101 మొత్తం లబ్దిదారులు 2819 అందించారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గుల్ మోహర్ కాలనీ లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ మూడవ విడత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ లో భాగంగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్,తహసీల్దార్ శ్రీనివాసరావు,కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, పూజిత జగదీశ్వర్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్,నార్నె శ్రీనివాస రావు, మంజుల రఘునాథ్ రెడ్డి,రోజా దేవి రంగరావు,మాజీ కార్పొరేటర్ సాయి బాబాతో కలిసి ఇళ్ల పత్రాలను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సోమవారం లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్దిదారులు మాట్లాడుతూ మా ఇంట్లో నిజమైన పండుగ రోజని, ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని, మా లాంటి పేదలకు దైవంతో సమానమని, ఇల్లు లేని మా లాంటి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి స్వంత ఇంటి కల నెరవేర్చిన గొప్ప మనసున్న నేత సీఎం కేసీఆర్ అని, ఆయనకు మేము జీవతాంతం ఋణాపడి ఉంటామన్నారు. ఈ రోజు చాలా సంతోషమైన రోజు అని,మంత్రి కేటీఆర్,ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని,హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని,అభివృద్ధి, సంక్షేమాన్ని,సమానంగా అమలు చేస్తున్నరన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానీ సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు అవుతున్నాయని పద్మారావు గౌడ్ తెలియచేసారు.పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎంతో పారదర్శకంగా ఎంపికైన అర్హులైన 2819 మంది లబ్దిదారులకు ఇండ్ల పత్రాలను అందించడం చాలా సంతోషకరమైన విషయమని,ఆత్మ గౌరవ ప్రతీక అని,ఈ రోజు నల్లగండ్ల లో 216 మందికి హాఫీజ్ పేట్ సాయి నగర్ లో 128 మందికి అందించమన్నారు. మిగతా లబ్దిదారులకు ఈ నెల 5 న పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఇండ్లు పొందిన లబ్దిదారులకు శుభాకాంక్షలని,ఇండ్లు రాని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని,అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా వస్తాయని,ఇది నిరంతర ప్రక్రియని,దశల వారిగా ఇండ్ల ను అందచేయడం జరుగుతుందన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ,ఆ ఘనత మన కేసీఆర్ కే దక్కుతుందన్నారు. పేద వారికి భారం కాకూడదనే ఉద్దేశ్యంతో అన్ని రకాల సీఎం కెసిఆర్ మానస పుత్రిక పథకాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం ఒకటన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఉద్యమకారులు ,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలకు కృషి చేస్తాం

**సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని అన్ని డివిజన్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అన్నారు. సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లో రూ.1.5 కోట్ల అంచనా వ్యయంతో సీసీ రోడ్లను మాజీ కార్పొరేటర్ సాయి బాబాతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సీఎం కెసిఆర్ మార్గదర్శకంలో మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పేర్కొన్నారు. అందులో భాగంగా గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ రూ.1.5 కోట్లతో సీసీ రోడ్డులను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు.అదేవిధంగా కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టామని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని,ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని,ప్రజలకు ట్రాఫిక్ రహిత,సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గణేష్ ముదిరాజు,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నం రాజు,వినోద్,మల్లేష్,రమేష్ గౌడ్,రాజు ముదిరాజ్, నారాయణ,హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు అమర్ నాథ్,తాత కర్ణాకర్, మహేందర్,నాగిరెడ్డి,రఘునాయుడు,వేణు,చంద్రశేఖర్ కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.






# 'ఏక్తా 86' అధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**జాతిపితకు ఘన నివాళులు**

**ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**

**పటాన్ చెరువిశాలభారతి :** 'ఏక్తా 86' ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలో సోమవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జాతిపిత 154వ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఏక్తా 86 సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జయరాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం. శ్యామ్, ఉపాధ్యక్షులు డప్పు యాదయ్య, కె.వెంకటేష్, కోశాధికారి సిహెచ్. వీరప్ప, సంయుక్త కార్యదర్శులు ఎం.కుమార్, మోకిలా కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్స్ పి.గోపాల్, సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శులు ఖదీర్, దుబాయ్ లక్ష్మణ్, ప్రభాకర్ గుప్తా, ఉప్పరి రమేష్ కుమార్, సిహెచ్ భాస్కర్, హనుమంతరావు, కుమ్మరి శ్రీనివాస్, ఏక్తా 86 సభ్యులు పాల్గొన్నారు.



# అహింసతో స్వాతంత్రం సాధించిన ఘనత గాంధీకి దక్కుతుంది

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి జరిపేటి జైపాల్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మహాత్ముడు చూపిన బాటలు యువత పైనుంచాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జేరిపేటి జైపాల్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుత మార్గంలో అహింసనే ఆయుధంగా మలుచుకొని దేశ స్వాతంత్రంలో అందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి స్వాతంత్రాన్ని సాధించిన ఘనత మహాత్మా గాంధీకే దక్కుతుందన్నారు.స్వాతంత్ర ఫలాలను అందరికీ అందించిన మహానుభావుడు మహాత్మా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘునందన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు సూర్య రాథోడ్ , డివిజన్ అధ్యక్షులు రేణుక , జహంగీర్,సురేష్,కాంగ్రెస్ నాయకులు రాజేందర్, చంద్రయ్య,ఓబీసీ రాష్ట్ర నాయకులు హరి కిశన్, మైనారిటీ నాయకులు అయాజ్ ఖాన్,అజీముద్దీన్,స్థానిక నాయకులు హన్మంతు,కార్తీక్, రాజేష్ రావెల్ల,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కవిరాజ్ తలారి, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ చూపిన బాటలో యువత పయనించాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ పిలుపు**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మహాత్ముడు చూపిన బాటలో యువత పయనించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని భారతి నగర్ డివిజన్ ఓల్డ్ ఏంఐజీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి కార్యాలయంలో మహాత్ముని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీని స్మరించుకుని ఆయన చూపిన బాటలో యువత ముందుకు వెళ్లాలని రఘునాథ్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆనాడు యావత్తూ భారతాన్ని తన అహింస మార్గంతో అందరిని ఏకతాటిపై నడిపించిన సేనాని మహాత్మా గాంధీని చెప్పారు.ప్రపంచ నేతలకు ఆయన స్ఫూర్తి అని తెలిపారు.గాంధీ పుట్టిన దేశంలో జన్మించడం మనం అందరి అదృష్టం అన్నారు. అహింస,శాంతి, ధర్మం,సేవా సిద్ధాంతాలు విశ్వజనీనమని చెప్పారు.సమస్యలకు యుద్ధాలు పరిష్కారం కాదని చెప్పిన మహనీయుడు గాంధీ అన్నారు.ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను, కిరణ్ రెడ్డి,ఇంతియాజ్,వినోద్, కైసర్,రజీ,సహ్యద్,ముజీబ్, డా.ముక్తర్,షామి,రాములు గౌడ్,భరత్ యాదవ్ పవన్, రాజేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ గాంధీకి నివాళులర్పించిన ఎంపి పి రవీందర్ గౌడ్

**జిన్నారం,విశాలభారతి:** గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు బ్రిటిష్ పాలన నుండి విముక్తి చేస్తూ శాంతియుత పోరాటాన్ని సాగించారని, తూటాలకు లెక్కచేయకుండా మనకి స్వేచ్ఛను తీసుకొచ్చారని చెప్పారు. ఇప్పుడు మనము అనుభవిస్తున్నది మహాత్ముని చలవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం యంపిటిసి జనాభాయ్, శంకరయ్య, ప్రవీణ్ చారి, ఎనగండ్ల నరేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# క్రిస్టినా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి,విశాలభారతి :** కొండాపూర్ బొటానికల్ గార్డెన్ శ్రీ రామ్ నగర్ బి,బ్లాక్ లో క్రిస్టినా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు చైర్మన్ నాగేశ్వరరావు, దయామణి ముఖ్య అతిథి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా,అహింసామార్గంలో పోరాడి తెల్లదొరలను తరిమికొట్టిన భారత జాతిపిత ముద్దుబిడ్డ మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.గత 12 సంవత్సరాల నుంచి క్రిస్టినా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ప్రతి గాంధీ జయంతి సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు,బ్యాగ్స్,బెడ్ షీట్లు ఉచితంగా ట్రస్టు ద్వారా పంచిపెట్టేమన్నారు. సామాజిక సేవలో భాగంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని ఈసారి మెడికల్ క్యాంపు పెట్టడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శీతల్, ఐజయ్య,సుజన్,జయ బాబు, లక్ష్మి,దుర్గ ప్రసాద్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మేడిపల్లిలోని గాంధీజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## మహాత్మా గాంధీ కి నివాళులర్పించిన బండి రమేష్



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** గాంధీ జయంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డును పరిశీలించిన మాజీ జడ్పీటిసి బాల్ రెడ్డి

**జిన్నారం, విశాల భారతి:** చాలా కాలంగా ఇబ్బందులు పడుతున్న ఐడిఏ బ్యాంక్ చౌరస్తా నుండి ప్రతాప్ రెడ్డి విగ్రహం వరకు పూర్తయిన రోడ్డును మాజీ జెడ్పిసి కోలన్ బాల్ రెడ్డి ఐడిఏ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా ఈ రోడ్డు పూర్తిగాకపోవడం వలన వాహన చోదకులు, కార్మికులు తీవ్ర అవస్థలకు గురయ్యారని, పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ రోడ్డును సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, బిఆర్ఎస్ యువ నాయకుడు అబ్దుల్ బషీర్, శ్రీశైలం, చిరంజీవి తదితరులు ఉన్నారు.



# 'వచ్చేది కాంగ్రెస్సే'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తుర్కయంజాల్‌లో మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో ఏవీఆర్ బిల్డర్స్ యజమాని వెంకట్రావు ఆయన అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. రంగారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. వెంకట్రావుకు తుర్కయంజాల్ 19వ వార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నేతలకు వెంకట్రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, సీనియర్ నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, వెంకటేశ్ యాదవ్, మంగ్లా నాయక్, గుడ్ల గణేష్, హన్మంత్‌గౌడ్, వేముల శంకర్, గుడ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు మద్దతుగా తార్నాకలో కండిల్ ర్యాలీ



**ఓయూ,విశాలభారతి:** చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా ఆదివారం చంద్రబాబు నాయుడు అభిమానులు, తార్నాక ప్రధాన ప్రధాన రహదారి ఎయిర్ పోర్ట్ బస్టాండ్ నుండి యచ్ యం పార్క్, హబ్సిగూడా కూడలి వరకు గాంధీ జయంతి సందర్భంగా " సత్యమేవ జయతే దీక్ష కు " సంఘీభావం గా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, చంద్రబాబు నాయుడు అభిమానులు, సానుభూతిపరులు భారీ సంఖ్యలో ఈ కేసులో కడిగిన ముత్యం ల త్వరలోనే విడుదలైన వస్తారని అన్నారు. డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చంద్రబాబు నాయుడు ను వెంటనే విడుదల చేయాలని, ప్రతి ఒక్కరు రిమాండ్ ను ఖండించి, ఆయనకు సంఘీభావం ప్రకటించాలన్నారు. ఎఫ్ఎస్ఐఆర్ లో పేరు లేని వ్యక్తిని కేసులో అక్రమంగా ఇరికించారని ఆరోపించారు. మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు.ఈ కేసులో అక్రమంగా ఇరికించారని ఆరోపించారు. కొవ్వుతుల ర్యాలీ కార్యక్రమంలో నగమల్లేశ్వరి, వీరభద్రయ్య, శ్రీనివాస్ ప్రసాద్, చిట్టివీరయ్య, కీలరి.శ్రీనివాస్, రమేష్,నరసింహరావు, సీతారామయ్య. యం. రాధాకృష్ణ, శ్రీనివాసరావు, సుబ్బారావు, సుజాత, రాధిక, శిరీష, హైమ, షర్మిల రత్న, కుమారి, బుచ్చి పాపయ్య, బాబూరావు, గోపాల్ రావు, సికింద్రా బాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్స్ టీడీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాల పథకాలు పేదలకు అందని ద్రాక్షగా మారింది

**మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్**



**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి మండలం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ హైవే పై గాంధీజీ విగ్రహం ఎదుట మేడిపల్లి మండల సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో కేంద్ర & రాష్ట్ర, ప్రభుత్వాలు పేదలకు దక్కాల్సిన ప్రభుత్వ పథకాలు అందకపోవడం తో నిరసన తెలియజేస్తూ గాంధీ విగ్రహం కు పూలమాల వేసి నిరసన తెలియజేస్తూ వినతి పత్రం సమర్పించడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి రోజున కేంద్ర & రాష్ట్ర ప్రభుత్వాలు పేదలనకు చేరవలసిన ప్రభుత్వ పథకాలు ధనికులకే ప్రభుత్వ పథకాలు కట్టబెడుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో పేదలకు చెందాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు చెందకుండా రాష్ట్ర ప్రభుత్వం ధనికులకే కట్టబెట్టిందని మరియు స్థలం ఉన్న పేదలకు పట్టాలు నిజమైన లబ్ధిదారులకు చేరకుండా అధికార పార్టీ నాయకుల, కార్యకర్తలకు చేరుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ భూములు అన్యకాంతమైతున్న కానీ ప్రభుత్వం చూసి చూడనట్టు వ్యవహరించడం తో భూ కబ్జాదారులు ప్రభుత్వ భూమిని మాయం చేస్తున్నారని విమర్శించారు. జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి జె.లక్ష్మి మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టాన్ని వెంటనే అమలు చేయాలి. జనాబా లెక్కలు మరియు డి లిమిటేషన్ ల నుండి మహిళా రిజర్వేషన్ బిల్లును లింక్ చేయకండి.రాజ్యసభ మరియు విధాన పరిషత్ లలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.ట్రాన్స్ జెండర్ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలి.OBC మహిళా రిజర్వేషన్ కోసం ప్రక్రియను ప్రారంభించండి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మహిళా సమాఖ్య కార్యదర్శి సి.హెచ్. మాధవి, బి కే ఎం యు మండల కార్యదర్శి& అధ్యక్షులు, కే మహాలక్ష్మి, భూతం ఐలయ్య, సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి, జి.సోమరాజు, మాచర్ల కనకయ్య, మేకల లక్ష్మి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరపాలి





**అల్వాల్,విశాలభారతి:** డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపులో జరుగుతున్న అవినీతిపై విచారణ జరపాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల మల్లేష్ అన్నారు. సోమవారం జయశంకర్ ధర్నా చౌక్ వద్ద అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ గృహలక్ష్మి పథకాలుల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాలని నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లో లంచాలు తీసుకొని అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకు తీసుకెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.బహుళ అంతస్తులు ఉన్న వారికి డబుల్ బెడ్ రూమ్ పథకాలు కేటాయిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని దీనిపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో సీఎం యాదగిరి, టీజేఎస్ నాయకుడు సురేందర్ రెడ్డి, అల్వాల్ పట్టణ సిపిఐ కార్యదర్శి కే సహదేవ్, సహాయ కార్యదర్శి సల్మాన్ బేగం,భద్రయ్య, జంగయ్య నరేందర్, రవిచందర్, బాబు, వెంకటేష్, ఖరీం, ఖజా, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



# ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా పుట్ట లక్ష్మణ్

**మండల స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగిన విద్యార్థి నేత..**

**మేడిపల్లి,విశాలభారతి:** ఏఐఎస్ఎఫ్ జాతీయ 30వ మహాసభలు సెప్టెంబర్28 నుండి అక్టోబర్ 1వరకు బీహార్ బేగుసరాయి జరుగగా ప్రస్తుతం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న పుట్ట లక్ష్మణ్ ఏఐఎస్ఎఫ్ జాతీయ మహాసభల్లో లో జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికవ్వడం జరిగింది. పుట్ట లక్ష్మణ్ 2007 లో ఏఐఎస్ఎఫ్ లో చేరి ఉమ్మడి ఘట్కేసర్ మండల అధ్యక్షుడిగా, విద్యార్థి ఉద్యమ ప్రస్థానం ప్రారంభం చేసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా, మేడ్చల్ జిల్లా కార్యదర్శిగా, 2022 ఆగస్ట్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై ,ప్రస్తుతం జాతీయ కార్యవర్గ సభ్యుడిగా కూడా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలో ,రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులను ఏకం చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తూ ఏఐఎస్ఎఫ్ బలోపేతానికి కృషి చేస్తానని పుట్ట లక్ష్మణ్ తెలిపారు. ఏఐఎస్ఎఫ్ మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి ప్రధాన బాధ్యతలు నిర్వహిస్తూనే జాతీయ స్థాయి నాయకుడిగా ఎదగడం పట్ల పలువురు అభినందనలు తెలియజేసారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
08
మంగళవారం,
03 అక్టోబర్ 2023
హైదరాబాద్

# తుర్కయంజాల్ అభివృద్ధికి రూ.15 కోట్లు

**తుర్కయంజాల్, విశాల భారతి :** తుర్కయంజాల్ పురపాలక సంఘం అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌తో చర్చించి ఈ మేరకు నిధులు రాబట్టినట్లు చెప్పారు. రాష్ట్ర పట్టణ మౌలిక వసతులకల్పన అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ఈ నిధులను విడుదల చేస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసినట్లు కిషన్‌రెడ్డి వివరించారు. శరవేగంగా విస్తరిస్తున్న తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అనేక కొత్త కాలనీలు వెలుస్తున్నాయని, వీటి అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు



చేపడుతున్నట్లు చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి, తుర్కయంజాల్ , ఇంజాపూర్, కమ్మగూడ, తొర్రూర్, కోహెడ, మునుగనూర్, ఉమర్‌ఖాన్‌గూడ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో అభివృద్ధి పనులకు ఈ నిధులు వినియోగించనున్నట్లు చెప్పారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సిమెంటు రోడ్లు, బీటీ రోడ్లు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు 42 పనులు చేపట్టే విధంగా ఈ నిధులు మంజూరు చేయించినట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. తక్షణమే ఈ పనులను ప్రారంభించి పూర్తి చేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను కిషన్‌రెడ్డి ఆదేశించారు.





# మహాత్ముల విగ్రహాలు ఆవిష్కరించిన మల్లారెడ్డి

శామీర్ పేట్ , విశాలభారతి: శామీర్ పేట్ పరిధిలోని మురహరిపల్లిలో గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయితీ అవరణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద, గాంధీల విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ములు నిత్య స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ దారా భాస్కర్ మాట్లాడుతూ పంచాయతీకి ఫర్నిచర్ కు మరియు విగ్రహాలకు సహకరించిన దాతలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని తెలిపాడు.ఈ కార్యక్రమంలో తూముకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ పన్నాల వాణి వీరారెడ్డి, కౌన్సిలర్లు రాజు యాదవ్, నర్సింగ్ ,నర్సింగ్ రావు, నర్సింగ్ గౌడ్, ఆంజనేయులు, డీసీఎంఎస్ వాయిస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరాసాగరం సుదర్శన్, మూడు చింతలపల్లి మండల అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్, జహంగీర్, తుర్కపల్లి ఉపసర్పంచ్ యూసుఫ్ బాబా, బి.ఎన్. రామ్మోహన్,రైతుబంధు కన్వీనర్ కృష్ణారెడ్డి, మజీద్పూర్‌ఎంపీటీసీ అశోక్ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో దారుణం బాలికపై అత్యాచారయత్నం

**మేడిపల్లి,విశాలభారతి:** మేడిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో దారుణ ఘటన జరిగింది. 2వ తరగతి చదువుతున్న 7 ఏళ్ల బాలికపై లైంగిక దాడి జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిలకనగర్ కు చెందిన భార్య భర్తలు మేడిపల్లి మండలం పీర్జాదిగూడ 10 వ డివిజన్, మల్లికార్జున నగర్, రోడ్ నెంబర్ 4 లో నిర్మాణంలో ఉన్న ఇంటికి వాచ్ మాన్ గా పనిచేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు తమ బిడ్డ కనబడక పోవడం తో అన్ని ప్రాంతాల్లో వెతికి చివరకు అక్కడే ఉన్న పవర్ మజిల్ జిమ్ లో చూడగా అక్కడ ఉండటంతో తల్లి తన బిడ్డను విచారించగా జిమ్ లో పనిచేసే వ్యక్తి ఉపేందర్ (30)లైంగిక దాడి చేసాడని చెప్పడం తో స్థానికులతో తల్లి నిందితున్ని నిలదీసింది. దీంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాగ పోలీసులు నిందితున్ని స్టేషన్ కు తరలించారు. ఫోక్సో కేసు నమోదు చేశామని విచారణ చేసి పూర్తి వివరాలు తెలియజేస్తామని & సైదులు తెలిపారు. ఇండ్ల మధ్యలో జిమ్ ఉండటం తో కాలనీ వాళ్ళు తరలించాలని గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశామని, వెంటనే జిమ్ ను ఇక్కడ నుండి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.





## ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ పై అవగాహన సదస్సు

**శామీర్ పేట్, విశాలభారతి:** మేడ్చల్ జిల్లా శామీర్ పెట్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి జన్ ఆరోగ్యయోజన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ (PMJAY ఆరోగ్యశ్రీ) గురించి అవగాహన సదస్సు (గ్రామ సభ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య మిత్ర యూసుఫ్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించే ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఒక కుటుంభానికి 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య సేవలు పొందవచ్చని. ఈ యొక్క పథకం ద్వారా దేశ వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్య సేవలు పొందవచ్చని, ఆరోగ్యశ్రీ కి మరియు ఆధార్ తో EKYC ద్వారా అనుసందానం చేసుకోవాలని సూచించారు. తద్వారా ప్రభుత్వం చే ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డ్స్ పొందవచ్చునని, పేద ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ నరేష్ ,వైద్యాదికారి డాక్టర్ శ్రీకాంత్ మరియు డాక్టర్ సంగీత, టీం లీడర్లు హరి,కిరణ్, రమేష్, ఆసుపత్రి సిబ్బంది. మరియ వివిధ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

**బిజెపి సీనియర్ నాయకులు డి ఎస్ రెడ్డి**

**ముషీరాబాద్,విశాల భారతి:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని బిజెపి సీనియర్ నాయకులు డి ఎస్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ నిర్మించాలని బాపు కలను మనందరం కలిసి నెరవేర్చాలని సూచించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం గాంధీనగర్ లో డి ఎస్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని బస్తిలో ఉన్న రోడ్లను పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవటం ద్వారా ఆరోగ్యమైన జీవితం గడపొచ్చన్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ, సమాజం పట్ల సానుకూల దృక్పథం అలవడతాయని తెలిపారు.



## ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న బిఆర్ఎస్ సర్కార్

**డాక్టర్ కె లక్ష్మణ్..**

**సికింద్రాబాద్,విశాల భారతి:** తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న తెలంగాణ బిఆర్ఎస్ సర్కార్ నమ్మకద్రోహాన్ని గుర్తించిన తెలంగాణ ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఉద్యమకారులు, రైతులు, నిరుద్యోగులు,ఉద్యోగులు, విద్యార్థులను నమ్మించి మోసం చేయడం ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ లకు సాధ్యమైందని విమర్శించారు. సోమవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని చిలకలగూడ లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాజాప నాయకులు ఆడం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, స్టేషనరీ, వాటర్ బాటిల్స్ ను డాక్టర్ కే లక్ష్మణ్ విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని సూచించారు. భాజపా పాలిత రాష్ట్రాలలో మద్యపాన నిషేధం ఉండగా తెలంగాణలో మద్యం ఏరులై పారుతుందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని, ప్రజల్ని నమ్మించి మోసం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ లు పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ఇక వారి ఆటలు సాగవని తెలంగాణ ప్రజలు అంతా గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్ గౌడ్, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, బండపల్లి సతీష్, కందాడి నాగేశ్వర్ రెడ్డి, శారదా మల్లేష్, అంబాల రాజేశ్వరరావు, ఘర్ష మోహన్,ఆకుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ జయంతి సందర్భంగా అలియాబాద్ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వార్డు మెంబర్లు, పార్టీ సభ్యులు, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.



# మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ ను సన్మానించిన మంత్రి మల్లారెడ్డి

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 11 వ డివిజన్లో జరిగిన చైన్ స్నాచింగ్ ని మేడిపల్లి పోలీసులు సవాలుగా తీసుకొని ఇన్స్పెక్టర్ సైదులు, వారి బృందం కేవలం 9 గంటల సమయంలో దొంగలను పట్టుకొని అట్టి చైన్ ను రికవరీ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ బుచ్చి రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు మంద సంజీవ రెడ్డి, మన డివిజన్ కార్పొరేటర్ కొత్త శ్రీవిద్య చక్రపాణి గౌడ్, మేడిపల్లి ఇన్స్పెక్టర్ సైదులు ని సన్మానించడం జరిగింది. మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణి గౌడ్,11వ డివిజన్ పార్టీ తరపున ప్రధాన కార్యదర్శి ఇల్లూరి శ్రీనివాస్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిముల్లా శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# టీడీపీ దీక్షకు కాట సుధా సంఘీభావం

**పటాన్ చెరువిశాలభారతి :** టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బీరంగూడ మండే మార్కెట్ వద్ద సోమవారం ఆ పార్టీ అధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ దీక్ష శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రటరీ రమేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, ఎల్లయ్య, భిక్షపతి, సతీష్, సురేష్, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో ఘనంగా గాంధీ జయంతి

**చౌటుప్పల్, విశాల భారతి:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞానం ప్రతిష్టన్ చౌటుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో ట్రినీటి విద్యాలయాల సంస్థ సహకారంతో 154వ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాంధీ జ్ఞన్ ప్రతిష్టన్ చైర్మన్ శ్రీ గున్నా రాజేందర్ రెడ్డి విచ్చేసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి గాంధీ స్వాతంత్రం తీసుకురావడం ప్రధాన భూమిక వహించడమే కాకుండా దేశ ప్రజల కొరకు ఒక శాస్త్రవేత్తలా ఆ రోజున రాబోయే వెయ్యి సంవత్సరాల ప్రజలు ఎలా బతకాలో విద్య వైద్య వ్యవసాయం పరిశ్రమ గురించి తన యొక్క విధానాన్ని తెలియజేశారు గాంధీ చూపిన మార్గంలోను ఈ సమాజం నడవాలని గాంధీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి రాజు యానాల ప్రభాకర్ రెడ్డి కేవీపీ కృష్ణారావు వెన్ రెడ్డి సంధ్య గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ అధ్యక్షులు బుజ్జిని మంజుల ప్రధాన కార్యదర్శి యానాల రాధిక రెడ్డి పోలోజు శ్రీలత బొబ్బలి సంధ్య వనం మమత పేరపల్లి పుష్ప గోశిక శ్రీవిద్య శ్రీలత నీరజ జ్యోతి ఝాన్సీ ట్రినిటీ విద్యాలయాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లో చేరికలు



**శామీర్ పేట్,విశాలభారతి:** మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేశారు. వారికి మంత్రి వర్యులు మల్లారెడ్డి చేతుల మీదుగా కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు గుర్రాల జహంగీర్,కాసుల రాజు,కొండ ప్రవీణ్, కొండ శివ,కొండా శ్రీధర్,దుర్గం చందు,కౌకూర్ అజయ్,కొండా ప్రసాద్, సలింద్రి.శ్రీను,డి.ప్రవీణ్, పి.హరికృష్ణ,వి.పవన్,కె.గణేష్,జి.ఉదయ్ కిరణ్, ఎన్.సత్యనారాయణ,ఎం.నవీన్,ఏ. వినయ్,కె.నవీన్,వి.ఓంకార్,యు. బాబు,వి.ప్రసాద్,ఎ.రవి,ఆడెపు రాజు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్, ఊసర్పంచ్ అంజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ బిక్షపతి,వార్డు సభ్యులు సత్యనారాయణ, బూపాల్‌రెడ్డి, సుధాకర్, మురళి, సీనియర్ నాయకులు దత్తు గౌడ్, అమిరిశెట్టి శ్రీనివాస్,శ్రీధర్ రెడ్డి ,గ్రామీణ యువజన కార్యదర్శి సంతోష్‌రెడ్డి, గిరిపల్లి రమేష్,శేఖర్ ముదిరాజ్, అన్నబోయిన రాజు ఆంజనేయులు , స్వామి, అబ్దుల్, రమేష్, వెంకటేష్ గౌడ్, సాయి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయి గౌడ్ , మహేష్‌గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సత్తన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బాల్ రెడ్డి

**జిన్నారం, విశాల భారతి:** మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణకు జిన్నారం మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కార్మిక నాయకులు బిక్షపతి, పటాన్ చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈర్ల రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# భారతదేశ స్వాతంత్ర్యోద్యమ దివిటీ గాంధీజీ

**చౌటుప్పల్, విశాల భారతి:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞానం ప్రతిష్టన్ చౌటుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో ట్రినీటి విద్యాలయాల సంస్థ సహకారంతో 154వ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాంధీజ్ఞన్ ప్రతిష్టన్ చైర్మన్ శ్రీ గున్నా రాజేందర్ రెడ్డి విచ్చేసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి గాంధీ స్వాతంత్రం తీసుకురావడం ప్రధాన భూమిక వహించడమే కాకుండా దేశ ప్రజల కొరకు ఒక శాస్త్రవేత్తలా ఆ రోజున రాబోయే వెయ్యి సంవత్సరాల ప్రజలు ఎలా బతకాలో విద్య వైద్య వ్యవసాయం పరిశ్రమ గురించి తన యొక్క విధానాన్ని తెలియజేశారు గాంధీ చూపిన మార్గంలోను ఈ సమాజం నడవాలని గాంధీని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి రాజు యానాల ప్రభాకర్ రెడ్డి కేవీపీ కృష్ణారావు వెన్ రెడ్డి సంధ్య గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ అధ్యక్షులు బుజ్జిని మంజుల ప్రధాన కార్యదర్శి యానాల రాధిక రెడ్డి పోలోజు శ్రీలత బొబ్బలి సంధ్య వనం మమత పేరపల్లి పుష్ప గోశిక శ్రీ విద్య శ్రీలత నీరజ జ్యోతి ఝాన్సీ ట్రినిటీ విద్యాలయాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ లో పార్టీ లో చేరిక

**అల్వాల్, విశాలభారతి:** అల్వాల్ ఏరియాలో మర్రి రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనంపల్లి హన్మంతరావు స్వార్థం కోసం పార్టీ విడరాని ఆయన తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. 134వ డివిజన్ కార్పొరేటర్ విజయశాంతి మాట్లాడుతూ మూడోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వి.ఎన్.రాజు సంతోష్, పులి రాజు, మల్లేష్ ,సత్యనారాయణ, విజయ్ ,జమామహి, ముత్యాలు, పరమేష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

